ఏడు తరాలు

అలెక్స్ హేలి రాసిన ఏడు తరాలు (Roots) కాదిది... నిత్యం మనం ఉపయోగించే కంప్యూటర్ ప్రారంభమై ఇప్పటికి ఆరుతరాలు గడుస్తుండగా, ఏడవ తరం కంప్యూటర్లు ఎలా వుండబోతున్నాయో? అనే దానిపై కూడా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. అలెక్స్ హేలి తన పూర్వీకుల మూలాలను కనుగొనేందుకు చేసిన కృషి... అబాకస్‌తో ప్రారంభమైన కంప్యూటర్ మూలాలనుండి రాబోయే ఏడవ తరం కంప్యూటర్ల వరకు గల మూలాలను వివరించేదే.... ఈ ఏడుతరాలు...

– కె.ప్రత్యూష్

కంప్యూటర్ (గణన యంత్రం) అభివృద్ధిని మనం ఏడు తరాలుగా అభివర్ణించవచ్చు.

మొదటి తరం:

" అబాకస్" అనేది – గణన యంత్రం చెక్కబల్లమీద జరిపే ఒక గణన ప్రక్రియ. ఇది 2400 బిసి మరియు 300 బిసిలో ఆవిర్భవించందని చెప్పుకోవచ్చు. దీనిపేరు "అబాక్స్" (లెక్కల బల్ల – గ్రీకు) నుండి వచ్చింది. దీని ద్వారా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భిన్నాలు, వర్గాలు, వర్గమూలాలు, తరహా విభిన్న గణిత ప్రక్రియలు చేయవచ్చు.

అబాకస్‌లో రకాలు :
1. బాబిలోనియన్ అబాకస్
2. రోమన్ అబాకస్
3. చైనీస్ అబాకస్
4. జపనీస్ అబాకస్
5. రష్యన్ అబాకస్

దీనిని ఇపుడు అంధుల విద్య కొరకు వినయోగిస్తున్నారు.



రెండవ తరం :

1940 నుండి 1956 వరకు కంప్యూటర్‌లలో జరిగిన అభివృద్ధిని రెండవ తరంగా చెప్పవచ్చు. ఇది ఒక పెద్ద ఇల్లు అంతా పరిమాణంలో ఉండేది. వీటిలో వ్యాక్యూమ్ ట్యూబులు మరియు అయస్కాంత పళ్ళాలను వాడేవారు. వీటికి చాలా ఎక్కువ శక్తి అవసరం అయ్యేవి. మరియు చాలా వేడినిచ్చేది. దీనివల్ల పనిలో చాలా తప్పులు జరిగేవి. దీని పనులన్ని "మేషిన్ బాష"లో జరిగేవి. అవి ఒకే సమయంలో ఒకే పనిని చేయగలిగేవి. వీటికి ఇన్‌పుట్ కాగితం మరియు పంచ్‌కార్డు రూపంలో ఇచ్చేవారు మరియు అవుట్‌పుట్ కాగితంరూపంలో అచ్చు రూపంలో వచ్చేవి.

యూనివాక్ (Univac) మరియు ఎనియాక్ (Eniac) అనేవి ఈతరం ఉదాహరణలు.



దీనికి అధ్యుడు చార్లెస్ బాబెజ్ ఇతను మొదటగా గణనయంత్ర తయారీ గురించి ఆలోచించాడు. కాని ఇతను చనిపోవడం చేత తయారీ ఆగిపోయింది.

మూడవ తరం :

1956 నుండి 1963 వరకు అభివృద్ధిచెందిన కంప్యూటర్‌లను మూడవ తరం కంప్యూటర్‌లు అంటారు. రెండవ తరం యంత్రాలలోని భాగాలను దీనిలో కుదించడం జరిగింది. 1947లో జరిగిన ట్రాన్సిస్టర్ తయారీ ఈ తరం కంప్యూటర్‌లు విరివిరిగా అభివృద్ధి చెందడానికి దోహదం పడింది. ఇవి రెండవ తరం కంటే చిన్నవిగాను తక్కువ శక్తితో పనిచేసేవి కాని వీటికి కూడా అవుట్‌పుట్ కాగితం ద్వారానే వచ్చేవి.

ఇవి అసెంబ్లీ ల్యాంగ్వేజ్ (Assembly Language) ద్వారా పనిచేయించేవారు. కోబాల్ (Cobol) మరియు ఫోర్‌ట్రాన్ (Fortran) దీనికి ఉదాహరణ



ట్రాన్స్‌సిస్టర్‌ను మొదట 1928లో జూల్‌ఎస్ ఎడ్గర్ (జర్మనీ) తయారు చేయడం జరిగింది. ట్రాన్స్టిర్ అనేది ట్రాన్స్‌కండెక్టెన్స్ అనే పదం నుండి వచ్చింది. ట్రాన్స్‌సిస్టర్‌లలో డయోడ్‌లు, రెసిస్టర్‌లు, కెపాసిటర్‌లు, మొదలగు రకాలు కలవు. ఇవి చాలా చిన్న పరిమాణంలో ఉంటాయి.

నాల్గొవ తరం :

1964 నుండి 1971 వరకు జరిగిన కంప్యూటర్ అభివృద్ధిని నాలుగవ తరంగా చెప్పుకోవచ్చు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూర్ (IC) అభివృద్ధి ఈ తరానికి నాంది. ఈ సెమీకండెక్టర్‌ల వల్ల కంప్యూటర్ యొక్క వేగం మరియు పని పరిమాణంలో చాలా మార్పు వచ్చింది.

వీటిలోనే మొదటిగా, మనం చూసే కీబోర్డు, మానిటర్ మరియు ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఉపయోగించండం జరిగింది. ఏకకాలంలో ఎన్నో పనులు చేయటానికి వీలు కలిగింది. ఇవి చిన్నవిగా మరియు తక్కువ ఖర్చుతో కూడికొని ఉండడం వల్ల ఎక్కువగా ప్రజలు ఉపయోగించేవారు.

ఐ.సి – ఇంటిగ్రేటెడ్ చిప్, అనేక వేల ట్రాన్స్‌సిస్టర్‌లను ఒక సెమీ కండెక్టర్ చిప్‌పై ఉంచి తయారు చేయబడిన వస్తువు దీని యొక్క అత్యధిక సామర్థ్యం ఒక మిలియన్ ట్రాన్స్‌సిస్టర్‌లు / చదరపు mm. వీటిని మొబైల్ ఫోన్‌లు, టి.విలు, రేడియోలు మరియు అన్ని డిజిటల్ వస్తువులలో వాడుతారు. ఇది అనేక ప్యాకేజిలలో లభ్యమవుతుంది.
1. DIP 2. PGA 3. LCC 4. SOIC
ఈ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌ను మొదటగా ఫిబ్రవరి 6 1959 లో జాక్ కిల్‌బి కనుగొనటం జరిగింది.

ఐదవ తరం :

1971 నుండి అభివృద్ధిచెందిన కంప్యూటర్‌లను ఐదవ తరంగా చెప్పుకోవచ్చు. వీటిలో మైక్రోప్రాసెసర్‌లు వాడటం జరిగింది. మైక్రోప్రాసెసర్ అంటే వేల కొలది ఇంటిగ్రేటెడ్ చిప్‌లు ఒక్క చిప్‌లో ఉంచడం అన్న మాట. ఈ దశలో కంప్యూటర్‌ల పరిమాణం చాలా చిన్నది అయింది. వీటిలో సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్, మెమరి మరియు ఇన్‌పుట్ / అవుట్‌పుట్ అను విభజనలు ఉండేవి.

ఇవి ఎంతో శక్తివంతంగాను మరియు ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చావి.

మొట్టమొదటిసారిగా 1970లో ఈ మైక్రోప్రాసెసర్‌లను వాడటం జరిగింది. వీటిలో రకాలు : 1. 8–బిట్ – తయారీ 1972లో – ఇంటెల్ 4004. 2. 16 – బిట్ – తయారీ 1973లో – నేషనల్ సెమికండెక్టర్ IMP - 16. 3. 32 – బిట్ – తయారీ 1980లో – At & T బెల్ ల్యాబ్స్ Bellmac - 32 A. 4. 64 – బిట్ – తయారీ 1990లో – 5. 1980 నుండి 1990 – MIPS టెక్నాలజీ వారు R 2000.

ఆరవ తరం :

ఇపుడు మనం వాడుతున్న కంప్యూటర్‌లు ఆరవ తరం వాటిగా చెప్పుకోవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (AI), వాయిస్ రికగ్నిషన్, నానో టెక్నాలజీ మొదలగునవి అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఎంతో చిన్న పరిమాణంలో ఎక్కువ పనిని తక్కువ సమయంలో చేయగలవు.

పర్సనల్ డిజిటల్ అసిస్టెంట్ (PDA), ల్యాబ్ ట్యాబ్ ఈకోవలకే వస్తాయి.

న్యానో టెక్నాలజీ అనేది న్యానో మీటర్ స్కెల్‌ను ఉపయోగించి చెప్పవచ్చు. అంటే 0.1 నుండి 100 mm అన్నమాట (ఒక న్యానో మీటర్ అంటే మీల్లీ మీటర్ యొక్క మిలియన్ వంతులో వెయ్యివంతు)

మొట్టమొదటిగా న్యానోటెక్నాలజీ అనే పదాన్ని 1959లో రిచార్డ్ ఫెయామాన్ వాడటం జరిగింది. కాని దీని అర్థం మొదటిసారిగా 1974లో న్యారియో తనుగుచి వివరించడం జరిగింది.

ఏడవ తరం : కంప్యూటర్‌లు ఎంతో చిన్నవిగా మరియు శక్తివంతంగా తయారు చేస్తున్నారు. ఇపుడు అవి పెన్నుల రూపంలో, వాచీల రూపంలో రాబోతున్నాయి. మనిషిలో జీవకణాల శక్తిని ఉపయోగించుకొని కంప్యూటర్‌లను పనిచేయించడంపై పరిశోదన లు కూడా జరుగుతున్నాయి. ఈ రకంగా తరతరానికి ఎంతో తేడాతో అభివృద్ధి జరిగింది. ఇంటర్నెట్ వాడకం వలన కంప్యూటర్ అభివృద్ధి వేగవంతం అయింది. అపోలో రాకెట్ ప్రయోగం మరియు మిసైల్ తయారీలోను ఎక్కువగా ఎంబెడెడ్ కంప్యూటర్‌లను వాడుతున్నారు. కంప్యూటర్‌ల అభివృద్ధిలో మైలు రాళ్లు :
1. 1937 – జాన్ వి అతనోఫ్ మొదటి డిజిటల్ ఎలక్ట్రానిక్ కంప్యూటర్ తయారీ 2. 1945 – ఇన్‌యాక్ తయారీ. 3. 1950 – నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్ ట్రాన్స్ సిస్టర్‌లను ఉపయోగించి ఎస్.ఇ.ఎ.సి కంప్యూటర్‌ను తయారు చేసింది. 4. 1959 – ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ యొక్క తయారీ 5. 1971 – మైక్రోప్రాసెసర్ యొక్క తయారీ. 6. 1991 – వరల్డ్ వైడ్ వెబ్ యొక్క ఏర్పాటు

మీ కంప్యూటర్‌లో ఫ్రీ సాఫ్ట్‌వేర్

వినియోగదారులు వస్తువులను కొనుగోలు చేసినప్పుడు, అది వారి సొంతమవుతుంది. దానిని వారు కావలసిన విధంగా వాడుకునేందుకు వారికి హక్కు వుంటుంది. కానీ, సాఫ్ట్‌వేర్ విషయంలో ఇలా జరుగదు. ఎందుకు, అని ఎప్పుడైనా ఆలోచించారా? వుదాహరణకు, ఒక టీవీ కంపెనీ, వారి వ్యాపార లాభాలకోసం, టీవీలను ఈ నియమాలతో వినియోగదారులకు అమ్మదలచారనుకుందాం. నియమాలేమిటంటే : 1.టీవీని, కొనుగోలు చేసిన వారే ఉపయోగించాలి. వారి మిత్రులు, బంధువులు వాడకూడదు. 2. టీవీతో ఏదైనా సమస్య వస్తే వారు దానిని స్వయంగా బాగుచేయటానికి ప్రయత్నించకూడదు. 3. టీవీని అమ్మే హక్కు వుండదు. 4. టీవీలో కంపెనీ వారు సూచించిన ఛానల్స్ మాత్రమే వీక్షించాలి, టీవీని డీవీడీలు చూడడం వంటివాటికి ఉపయోగించకూడదు. ఇది మనకి చాలా విడ్డూరంగా అనిపిస్తోంది కదా? ఇలాంటి నియమాలతో ఏ కంపెనీ టీవీలను అమ్ముకోలేదు. టీవీల విషయంలో ఇలా జరుగదు కానీ, సాఫ్ట్‌వేర్ విషయంలో ఇలాంటి నియమాలు సర్వసాధారణం. ఈ అన్యాయానిన వ్యతిరేకిస్తూ సాఫ్ట్‌వేర్ వినియోగించేవారి హక్కులను కాపాడేందుకు రూపొందించిన ప్రణాలికే "ఫ్రీసాఫ్ట్‌వేర్".

ఫ్రీ సాఫ్ట్‌వేర్ అంటే ఏమిటి?

"ఫ్రీ" అనగా "ఫ్రీడం" (స్వేచ్ఛ). ఇది కేవలం ఉచితంగా లభించే సాఫ్ట్‌వేర్ కాదు. "ఫ్రీ సాఫ్ట్‌వేర్" అనే వ్యాఖ్యానం పొందడానికి, ఒక సాఫ్ట్‌వేర్ వినియోగించేవారికి స్వేచ్ఛని ఇవ్వాల్సివుంటుంది. ఈ స్వేచ్ఛను ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ (ఎఫ్.ఎస్.ఎఫ్.) వారి వ్యాఖ్యానం ప్రకారం, ఇలా వివరించవచ్చు.
- సాఫ్ట్‌వేర్‌ను ఎటువంటి ప్రయోజనాలకైనా వాడుకోవచ్చు.
- సాఫ్ట్‌వేర్ ఎలా పనిచేస్తుందో పరిశీలించి, దానిని కావలసిన విధంగా మార్చుకోవచ్చు. (సాఫ్ట్‌వేర్ సోర్స్‌కోడ్ ఉపలబ్ది ఇందుకు అవసరం).
- సాఫ్ట్‌వేర్ కాపీలను ఇతరులకు పంచేందుకు స్వేచ్ఛ వుండాలి.
- సాఫ్ట్‌వేర్‌ను వృద్ధి చేసి, ఆ వృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్‌ను అందరి ఉపయోగార్థం విడుదల చేసేందుకు స్వేచ్ఛ వుండాలి. (ఇందుకు కూడా, సాఫ్ట్‌వేర్ సోర్స్‌కోడ్ ఉపలబ్ది అవసరం).

సాఫ్ట్‌వేర్‌ను ఉపలబ్ది చేసేవారు, దానిని ఉపయోగించేవారికి ఇచ్చే నియమ నిబంధనలను "లైసెన్స్ ఎగ్రిమెంట్" అంటారు. గ్నూ జి.పి.ఎల్. (GNU GPL) ఫ్రీ సాఫ్ట్‌వేర్ లైసెన్స్‌లలో అన్నిటికంటే ముఖ్యమైనవి. ఈ లైసెన్స్ ఉన్న ఏ సాఫ్ట్‌వేర్‌నైనా మనం "ఫ్రీ సాఫ్ట్‌వేర్" అనవచ్చు. గ్నూ జి.పి.ఎల్. కాకుండా, మోజిల్లా పబ్లిక్ లైసెన్స్ (MPL) వంటి ఇతర ఫ్రీ సాఫ్ట్‌వేర్ లైసెన్స్‌లు కూడా వున్నాయి.

తరచూ చాలామంది "ఫ్రీ సాఫ్ట్‌వేర్" అన్నా, "ఫ్రీ వేర్" అన్నా ఒకటే అనుకుంటూ వుంటారు. ఇది పెద్ద పొరపాటు.

ఫ్రీ వేర్ అనగా : ఉచితంగా లభించే సాఫ్ట్‌వేర్. ఈ సాఫ్ట్‌వేర్ లైసెన్స్ ప్రకారం ఉపయోగించే వారికి పైన వివరించినట్టు వంటి స్వేచ్ఛ లభించదు. అంతేకాదు, చాలావరకు ఈ ఫ్రీవేర్ ఎడిషన్‌లలో మూల సాఫ్ట్‌వేర్‌లో వున్న ప్రయోజన లక్షణాలన్నీ వుండవు.

ఫ్రీ సాఫ్ట్‌వేర్‌ను ఎందుకు వాడాలి?

ఇంటి కంప్యూటర్‌లలో, కార్యాలయాలలో, ఐటీ కంపెనీలలో, పాఠశాలలు మరియూ విద్యాలయాలలో ఫ్రీ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించాలని అనుకునేందుకు చాలా కారణాలున్నాయి. ఉచితంగా లభ్యమవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్రొప్రైటరీ సాఫ్ట్‌వేర్ కంటే చాలా కారణాల వల్ల మెరుగైనది. ఎన్నో సర్వేలలో ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్రొప్రైటరీ సాఫ్ట్‌వేర్ కంటే "సెక్యూర్" (భద్రమైనది) అని తేలింది. అంటే, ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా మన కంప్యూటర్‌లోకి వైరస్‌లు, ట్రోజన్లు వంటి హానికలిగించే ప్రోగ్రామ్‌లు రావన్నమాట. అందరి పరిశీలనకు సోర్స్‌కోడ్ లభ్యమై వుండడమే ఇందుకు కారణం. ఇందువల్ల ఫ్రీ సాఫ్ట్‌వేర్‌లో బగ్స్ కూడా తక్కువగా వుంటాయి. మనకు కావలసినటువంటి ప్రత్యేక ప్రయోజనాన్ని సులువుగా ఫ్రీ సాఫ్ట్‌వేర్‌లోకి చేర్చవచ్చు. అనుకూలంగా ఆ సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవచ్చు. అంతేకాదు, చట్టవిరుద్ధమైన (ఇల్లీగల్) సాఫ్ట్‌వేర్ కాపీలు వాడటం వల్ల ఎదురయ్యే కష్టాలుండవు. డెస్క్‌టాప్, మల్టీమీడియా, వెబ్, సర్వర్స్, ఆఫీస్‌వర్క్, సైన్స్, ఇంజనీరింగ్ వంటి మరెన్నో రంగాలకు సంబంధించిన ఫ్రీ సాఫ్ట్‌వేర్లు వేలకుపైగా వున్నాయి. వీటిని ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. చాలామందికి మైక్రోసాఫ్ట్ విండోస్ వాడటం అలవాటు కాబట్టి మనం సాధారణంగా విండోస్‌పై ఉపయోగించే కొన్ని సాఫ్ట్‌వేర్లకు బదులుగా లభించే ఫ్రీ సాఫ్ట్‌వేర్ల గురించి తెలుసుకుందాం.

ఆఫీస్ సూట్:

మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌కు బదులుగా ఓపెన్ ఆఫీస్.ఆర్గ్ (openoffice.org) అనే ఫ్రీ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించవచ్చు. ఓపెన్ ఆఫీస్.ఆర్గ్‌లో వర్డ్ ప్రాసెసర్, స్ప్రెడ్‌షీట్, ప్రెజెంటేషన్ టూల్స్ వున్నాయి. ఈ సాఫ్ట్‌వేర్‌లో, ఎన్నో ఉపయోజకరమైన ఫీచర్స్ వున్నాయని ఎందరో ప్రముఖులు ప్రసంశించారు. మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌లా కాకుండా, ఓపెన్‌ఆఫీస్.ఆర్గ్‌లో మనం ఫైల్స్‌ను, ఓపెన్ డాక్యుమెంట్ ఫార్మెట్ (ODF)లో భద్రపరచుకోవచ్చు. ఇలా తయారుచేసిన దస్త్రాలను (ఫైల్స్) వీక్షించేందుకు, ఓపెన్‌ఆఫీస్.ఆర్గ్ ఒక్కటేకాదు, ఏ ఓపెన్ డాక్యుమెంట్ ఫార్మేట్ సపోర్ట్ చేసే ఏ సాఫ్ట్‌వేర్‌నైనా వాడవచ్చు. ఇది మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌తో సాధ్యపడదు. మనం ఇతరులతో పంచుకోవాలనుకునే దస్త్రాలను ఓపెన్ డాక్యుమెంట్ ఫార్మేట్‌లో తయారుచేయడం చాలా మంచిపద్ధతి. ఇలా చేయడం వల్ల, మీ స్నేహితులు ఎంతో ఖరీదు చేసే మైక్రోసాఫ్ట్ ఆఫీస్ లాంటి సాఫ్ట్‌వేర్‌లు కొనుగోలు చేయటం కానీ, ఇల్లీగల్ సాఫ్ట్‌వేర్ కాపీలు వాడటం కానీ చేయాల్సి వుండదు.

డెస్క్‌టాప్ సాఫ్ట్‌వేర్స్ :

ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ బదులుగా మోజిల్లా ఫైర్‌ఫాక్స్ (Mozilla Firefox) వెబ్ బ్రౌజర్ వాడుకోవచ్చు. ఇందులో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్‌లో లేని సరికొత్త ఫీచర్స్ చాలా వున్నాయి. చాలా వరకు వైరస్‌లు ఇ–మెయిల్ ద్వారా వ్యాపిస్తుంటాయి. అందుకే సరైన ఇ–మెయిల్ క్లయింట్‌ను వాడటం అవసరం. ఇందుకు మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్ బదులుగా మోజిల్లా థండర్‌బర్డ్ (Mozilla Thunderbird) వాడవచ్చు. 7–జిప్ (7-zip) అనే సాఫ్ట్‌వేర్ విన్‌జిప్ కంటే బాగా పనిచేస్తుంది. దీనిని జిప్‌ఫైల్స్ తయారుచేయడానికి, చూడటానికి వాడవచ్చు. డౌన్‌లోడ్ మేనేజర్ కావాలనుకున్న వారు యూఆర్‌ఎల్‌గెట్ (urlgfe) సాఫ్ట్‌వేర్ వాడి చూడండి. సీడీ/ డీవీడీ బర్నింగ్ సాఫ్ట్‌వేర్ కోసం సీడీఆర్ టూల్స్ (cdrtfe) వాడండి. వ్యక్తిగత అకౌంటింగ్ కోసం గ్రిస్‌బీ (Grisbi) ను వాడవచ్చు. ఎక్స్‌పీడిఎఫ్ (xpdf) తో పీడిఎఫ్ దస్త్రాలను వీక్షించడానికి వీలవుతుంది. కొన్ని అప్లికేషన్ల నుంచి ఎక్స్ పీడిఎఫ్ ఫార్మేట్‌లో దస్త్రాన్ని ప్రచురించడానికి పీడిఎఫ్ క్రియేటర్ (pdf creator) ఉపయోగపడుతుంది. క్లామ్‌విన్ (ClamWin) విండోస్ 98/2× సిస్టమ్స్‌కు మంచి యాన్టీవైరస్ సాఫ్ట్‌వేర్లు.

మల్టీమీడియా సాఫ్ట్‌వేర్లు:

మీ కంప్యూటర్‌పై వాడే విండోస్ మీడియా ప్లేయర్‌తో కొన్ని ఫార్మేట్ దస్త్రాలను తెరువలేక, చాలాసార్లు విసిగిపోయుంటారు. ఎమ్‌ప్లేయర్ (MPlayer) లేదా వీడియోలాన్ (VideoLAN) మీడియా ప్లేయర్ వాడుకుంటే మీరు వేర్వేరు ఫార్మేట్ డీకోదర్లు డౌన్‌లోడ్ చేసుకోవలసిన అవసరం వుండదు. పాటలు వినటానికి మీడియా ప్లేయర్ క్లాసిక్ (Midia Player Classic) లేదా డబ్ల్యుఎక్స్ మ్యూజిక్ (WX Music) వాడవచ్చు.

ఇన్‌స్టెంట్ మెసెంజర్స్:

యాహూ!, ఎంఎస్‌ఎన్, టీటాక్ వంటి ఇన్‌స్టెంట్ మెసెంజర్స్ వేర్వేరుగా వాడనవసరం లేకుండా గెయిమ్ (Gaim) ఇన్‌స్టెంట్ మెసెంజర్‌ను వాడవచ్చు. ఈ సాఫ్ట్‌వేర్‌లో అన్ని ముఖ్య మెసేజింగ్ ప్రొటోకాల్స్ వాడేందుకు వసతి వుంది. అంతేకాదు, వి.ఓ.ఐ.పి. (VoIP) వాడి, ఇంటర్నెట్ ద్వారా ఫోన్‌కాల్స్ చేసుకోవాలనుకునేవారు, ఫోన్ గెయిమ్ (PhonGaim) వాడుకోవచ్చు. వీడియో కాన్ఫెరెన్సింగ్ కోసం ఇకైగా (Ekiga) అనే మంచి ఫ్రీసాఫ్ట్‌వేర్ కూడా వుంది.

ఫ్రీసాఫ్ట్‌వేర్‌చే ప్రభావితులైనవారు వారి ప్రొప్రైటరీ ఆపరేటింగ్ సిస్టమ్‌ను వదిలేసి గ్నూ/లినక్స్ వంటి ఆపరేటింగ్ సిస్టమ్స్‌ను ఉపయోగించడం ప్రారంభించాలి. ఒక ఆపరేటింగ్ సిస్టమ్‌కు అలవాటు పడి వుండటం వల్ల ఇలా చేయటం మొదట్లో కొంచెం కష్టంగా అనిపించినా, కొద్దికాలం తరువాత దీని ప్రయోజనాలు కనబడతాయి. ఇప్పుదు వాడుతున్న ఆపరేటింగ్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై ఫ్రీ సాఫ్ట్‌వేర్లను అలవాటు చేసుకుంటే ఫ్రీ ఆపరేటింగ్ సిస్టమ్‌ను వాడటం సులువవుతుంది.

– చైతన్య కామిశెట్టి

ప్రయోజనం	సాఫ్ట్‌వేర్	డౌన్‌లోడ్ అడ్రస్
ఆఫీస్ సూట్	ఓపెన్ ఆఫీస్.ఆర్గ్ (OpenOffice.org)	http://www.openoffice.org/
బ్రౌజర్	మోజిల్లా ఫైర్‌ఫాక్స్ (Mozilla Firefox)	http://www.firefox.com/
ఇ–మెయిల్ క్లయింట్	మోజిల్లా థండర్‌బర్డ్ (Mozilla Thunderbird)	http://www.mozilla.com/thunderbird/
డౌన్‌లోడ్ మేనేజర్	యుఆర్‌ఎల్‌గెట్ (urlget)	http://www.urlget.sf.net/
జిప్ సాఫ్ట్‌వేర్	7–జిప్ (7-zip)	http://www.7-zip.org/
సీడీ/డీవీడీ బర్నర్	సీడిఆర్ టూల్స్ (cdrtfe) cdrtfe/ index_en.html	http://home.arcor.de/kerberos002/
ఎక్స్‌పీడిఎఫ్ యుటిలిటీస్	ఎక్స్‌పీడిఎఫ్(xpdf)	http://www.foolabs.com/xpdf/
	పీడిఎఫ్ క్రియేటర్ (pdfcreator)	http://sector7g.wurzel6.de/pdfcreator /index_en.htm
మల్టీమీడియా	ఎమ్ ప్లేయర్(MPlayer)	http://www.mplayerhq.hu/
	వీడియోలాన్(VideoLAN)	http://www.videolan.org/
	మీడియా ప్లేయర్ క్లాసిక్ (Media Player Classic)	http://www.gabest.org/
	డబ్ల్యూఎక్స్ మ్యూజిక్ (wxMusik)	http://musik.berlios.de/
యాంటీవైరస్	కామ్‌విన్ (Clam Win)	http://www.clamwin.com/
ఇన్‌స్టెంట్ మెసెంజర్	గెయిమ్ (Gaim)	http://gaim.sourceforge.net/
	ఫోన్‌గెయిమ్(PhonGaim)	http://www.phonegaim.com
వీడియో కాన్ఫెరెన్సింగ్	ఇకైగా (Ekiga)	http://www.gnomemeeting.org/
వ్యక్తిగత అకౌంటింగ్	గ్రిస్‌బి (Grisbi)	http://www.grisbi.org/

సందేహాలు - సమాధానాలు

మా కంప్యూటర్ అవసరం లేకపోయినా తరచూ ఫ్లాపిడ్రైవ్‌ని ఏక్సెస్ చేస్తోంది. దీనికి కారణం ఏమిటి?

– ఎల్.సూర్యనారాయణ, నెల్లూరు.

ఆ కంప్యూటర్‌లో గతంలో ఏదో సాఫ్ట్‌వేర్‌కి A:\ ఏక్సెస్ చేయమని కోరి, మీరు ఆ పని పూర్తి చేసి ఉండకపోవచ్చు. దీనికి పలు కారణాలు, పరిష్కారాలు ఉండవచ్చు. ఈ క్రింది వాటిని ప్రయత్నించి చూడండి.

ఈ సారి విండోస్ మీ ఫ్లాపిడ్రైవ్‌ని ఏక్సెస్ చేయడానికి ప్రయత్నించినపుడు దానిలో ఏదైనా ఒక ఫ్లాపిని పెట్టండి. A: డ్రైవ్ ఐకాన్‌పై డబుల్ క్లిక్ చేసి ఓపెన్ చేయండి. ఇప్పుడు ఆ విండో క్లోజ్ చేయండి. తిరిగి C: ఐకాన్‌పై డబుల్‌క్లిక్ చేసి ఓపెన్ చేయండి. ఇప్పుడు ఫ్లాపిడ్రైవ్‌లో నుంచి ఫ్లాపిని తొలగించండి. ఇక ముందు A:\ డ్రైవ్ ఏక్సెస్ అనవసరంగా జరగదు.

ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్ స్కానింగ్ లిస్ట్‌లో A: డ్రైవ్ కూడా జోడించబడి ఉండవచ్చు. ఆ స్కానింగ్ సాఫ్ట్‌వేర్‌ని ఓపెన్ చేసి దానిని అన్‌చెక్ చేయండి. ఇప్పుడు కూడా మీ సమస్య పరిష్కారం కాకపోతే స్టార్ట్‌మెనూ లోని ఫైల్స్‌లో ఏ లింక్ అయినా A: డ్రైవ్‌కి పాయింట్ చేయబడి ఉందేమో పరిశీలించండి. అటువంటి లింక్ లభ్యమయితే దానిని తొలగించండి. మీరు ఆఫీసు 97ని వినియోగిస్తూంటే దానిలోని Find Fast ఫీచర్ కూడా ఈ సమస్యకు కారణం అయ్యే అవకాశం ఉంది. Start మెనూలో Control Panal లో Find Fast ఐకాన్‌పై డబుల్‌క్లిక్ చేయండి. దానిలోని Indexes లిస్ట్‌లో A:\ డ్రైవ్ ఉందేమో పరిశీలించండి. ఉంటే దానిని తొలగించండి. వీటిలో ఏదో ఒక కారణం వల్ల మీ ఫ్లాపిడ్రైవ్ తరచూ ఏక్సెస్ అవుతూ ఉండవచ్చు.

×××

మా కంప్యూటర్ 800 ఖకచి. ఆ 111 ప్రోసెసర్. 128 ఖఔ ప్రజుఖ, 20 స్రఔ ఐబిజీఖి ఈరిరీది, 56 ఎఔఆఐ ఇంటర్నల్ మోడెమ్, విండోస్ ఖలి అపరేటింగ్ సిస్టమ్, ।జూ6 కలిగి ఉంది. మోడెమ్‌ని ఉపయోగించి నెట్‌కి కనెక్ట్ అయిన తరువాత 30 నిమిషాల పాటు బాగానే పని చేస్తుంది. ఎక్కువ విండోలలో వేర్వేరు సైట్‌లను ఓపెన్ చేస్తే మోడెమ్ రెస్పాండ్‌కావడం నిలచిపోతుంది. హార్డ్‌డిస్క్‌ని ఫార్మేట్ చేయడంతో సహా ఎన్ని రకాలుగా ప్రయత్నించినా ఏ విధమైన ఫలితమూ లేదు. దీనికి పరిష్కారం తెలుపగలరు.

– పి.రాధాకృష్ణ, అమలాపురం

మోడెమ్ యొక్క బఫర్ సైజు, దాని వేగం ఎక్కువగా సెట్ చేసి ఉంటారు. కంట్రోల్ పెనల్‌లో మోడెమ్స్ ఐకాన్‌పై క్లిక్ చేసి, Properties బటన్‌పై క్లిక్ చేసి, వేగం ఎంత సెట్ అయివుందో పరిశీలించండి. మీ మోడెమ్ 56 K మోడెమ్ కనుక ఆ వేగాన్ని 57,600 కి సెట్ చేయండి అదే విధంగా 'Advanced Properties' లో బఫర్ సైజు కూడా వీలైనంత తక్కువగా సెట్ చేసుకుంటే మీ సమస్య పరిష్కారం అవుతుంది.



శీనుగాడు సిమ్రన్ ఫ్యాన్

మా ఇంటెనకే ఉంటాడు శీనుగాడు. పన్నెండు చదువుతుండు. ఆడు సిమ్రన్‌కు పెద్ద ఫ్యాను. ఆమె సిన్మా వచ్చిందంటే ఆగడు. బడికి దుమ్మాగొట్టి తిరుగుతుంటడు. సిన్మాలు చూడ్డం, షికార్లు కొట్టడం ఇదీ ఆడొరస. అల్ల నైన రామయ్య ఎంత జెప్పినా ఇనేటోడుకాదు. ఇంకేమైంది? శీనుగాడు పన్నెండ్ల తప్పిండు. వీధిన పడ్డడు. కాలరెగరేసి తిరుగుడు షురూ జేసిండు. పొద్దుగాల పోతడు ఇంట్లకెంచి...రాత్రి ఏయాలకొస్తడో తెల్వద్. యాడ తింటడో, యాడ బంతడో ఎరకలా. దినాల్ గడిసినయ్ ఆడు మారలా. రామయ్యకు పరషాన్ మొదలైంది. శీనుగాడు యట్లా బాగుపడేదా? అని ఆలోచబెట్టుకుండు. చుదువుకోరా అని ఎన్నోసార్లు మందలించాడు. తిట్టిండు. కొట్టిండు. గాడు మారతాడా? మారలా. తోటి పోరగాళ్లంతా మంచిగ సదువుతుండ్రు. మన్న దీపాలి పండక్కి రామయ్య పెద్దల్లుడు వచ్చిండు. ఆయనో కంపూటర్ దుక్నంల పనిచేస్తుండే. ఆయన "శీనుగాడు ఏంజేస్తుండు? ఎట్లా సదువుతుండు" అని రామయ్యని అడిగిండు. అందుకు రామయ్య "ఏం చదువు అల్లుడా! పన్నెండు తప్పిండు. పయిల్‌మాన్‌లా తిరుగుతుండు. బతుకేదెట్టాగో ఆలోసిత్తలేదు. అన్ని ఎట్టా మార్చాలో సమజైతలేదు. నువ్వైనా జర జెప్పయ్యా" అండు. దానికా అల్లుడు గిప్పుడంతా కంపూటర్ కాలం. గది నేర్సుకుంటే చానా తెలివొస్తది. మంచి నౌకరొస్తది. గాన్ని మంచి కంపూటర్ ఇన్‌టూట్లో జెరిపియ్యి అనిజెప్పిండు. గిదేదో బాగుందని, గిట్ల జేస్తేనన్నా బిడ్డడు బాగుపడ్డడేమోనని రామయ్య శీనుగాణ్ణి ఓ మంచి ఇన్‌టూట్లో జెరిపిచ్చిండు. వాడు నేను పోను పోను అనుకుంటనే పోయ్యిండు. వారం దినాలు గడిచినయ్. శీనుగడు బానే పోయిండు. రెండో వారం కెల్లి వాళ్లమ్మని రోజు యాభై రూపాయలడగడం మొదల్‌బెట్టిండు. సయ్యబర్‌కేఫంటా. గళ్లకుబోతే చానా తెలువొస్తదంటా. సరలే బిడ్డడు తెల్సుకోనీ అని శీనుగానమ్మ రోజాభై ఇచ్చింది. గిట్ల వాడు మూడు నెల్ల బోయిండు. శీనుగాడు బానే చదువుతుండని వాళ్లమ్మనాన్న మురిసింద్రు. ఓ రోజు నైన నేను చానా చదివిన్నే నాకో కంపూటర్ గావాల్నే. నేనింటికాడ్నే చదువుతానన్నడు. కొడుకడిగిండు కదానీ రామయ్య ముప్పై వేలప్పు తెచ్చి కొనిచ్చిండు. దీనికింటర్నెట్టు గావాల్నే అన్నాడు. గదేందిరా? అని రామయ్య అడిగిండు. గదుంటే పపంచలం ఇషయాలన్నీ తెలుస్తాయే. చానా నేర్సుకోవొచ్చుండు. సర్లే అని గదీ పెట్టిచ్చిండు. శీనుగాడు గప్పట్నించి దాని ముందల్నే. కూసుంటే లేవడు. సందకాడి దాక ఒకటే సదువు. బువ్వకు పిలిత్తేగానీ రాడు. ఇంత తిన్నడంటే మళ్లీబోయి కూసుంటడు. ఉలుకుండదు. పలుకుండదు. చాటింగంటడు. డేటింగంటడు. ఆ కంపూటర్ కేసు ఒకటే సుత్తావుంటడు. గిట్లా కొన్నాలైంది. సంక్రాంతి పండక్కి రామయ్య చిన్నల్లుడొచ్చిండు. ఆయనకు కంపూటర్ గురించి కొంచెం ఎర్కె. శీనుగాని కంపూటర్ సూసిండు. గీని సదువేందో సూద్దామని కంపూటర్ తెరిసిండు. గప్పుడు బయటపడ్డది శీనుగాడి అసలు సదువు. దాన్నిండా సిమ్రన్ బొమ్మలే. బట్టలేసుకున్నయ్ కొన్ని, సగం బట్టలిప్పినయ్ కొన్ని. – సగం బట్టలిప్పిన బొమ్మలు నీకెందుకురా అని శీనుగాడి బావ అడిగితే, సగం బట్టలే కట్టుకుందనుకోవొచ్చుగా అన్నడు కొంటెగా శీనుగాడు. ఆర్‌నీ నీ కాడా చానా ఉందిరా? గిదే మాట మీ అయ్యకు జెప్తా ఉండు అని రామయ్యకు జెప్పిండు ఆల్ల బావ. గదిని రామయ్య మళ్లీ తలబట్టుకుండు. గీడు సదివే సదువు గిదా? అనుకుండు. గింతల్నే అప్పులోడొచ్చిండు. ఇచ్చిన పైసల్ ఇయ్యమని అరుగుమీద కూసుండు. ఇప్పుడు నాకాడ పైసల్‌లేవన్నడు రామయ్య. అయితే గీ కంపూటర్ బట్టకుపోతానని దాన్ని తీస్కకపోయిండు. దీంతో పీడపోయిందారా భై అనుకుని రామయ్య కుషీ కుషీ అయ్యిండు.

– బి.నగేష్‌రెడ్డి